కొనుగోలు కేంద్రంలోనే ఉన్న ధాన్యం రాశులు

తేమశాతం పేరుతో ఆగిన కాంటాలు

- రైతులకు తప్పని తిప్పలు
- అన్నదాతలకు వర్షం గుబులు

చెన్నారావుపేట, డిసెంబర్ 10: తేమ శాతం ఎక్కువగా ఉందని కాంటాలు నిర్వహించకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని మండలకేంద్రంలోని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కొనుగోలు సెంటర్‌లో పలువురు రైతులు మాట్లాడుతూ పంట చేతికొచ్చే సమయానికి కురిసిన అకాల వర్షంతో తేమశాతం పేరుతో ధాన్యం ఆరబెడితేనే కాంటాలు నిర్వహిస్తామని నిర్వాహకులు కుంగదీస్తున్నారని వాపోయారు. నాలుగు రోజుల నుంచి ఉదయం ధాన్యం ఆరబెడుతూ సాయంత్రం రాశులుగా చేయడంతో కూలీల ఖర్చు, పరదాల ఖర్చు పెరిగిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, 17 శాతం లోపు తేమ ఉంటేనే కాంటాలు నిర్వహిస్తామని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం మ్యాచర్ 17 శాతం రావాలంటే ఇబ్బందే అని రైతులు అంటున్నారు. మళ్లీ వర్షం పడితే తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి త్వరగా కాంటాలు నిర్వహించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

మక్కజొన్న పంటను పరిశీలిస్తున్న డీఏవో అనురాధ

లాభసాటి పంటలు సాగు చేయాలి: డీఏవో

దుగ్గొండి, డిసెంబర్ 10: రైతులు స్వల్పకాలిక లాభసాటి పంటను సాగు చేసి అధిక లాభాలు పొందాలని డీఏవో అనురాధ సూచించారు. మండలంలోని శివాజీనగర్, రేఖంపల్లి, ముద్దునూరులో మంగళవారం ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. ముద్దునూరులో ఐకేపీ సెంటర్‌ను తనిఖీ చేసి, ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలకేంద్రంలోని రైతు వేదికలో కూరగాయ పంటలు-సస్యరక్షణ చర్యలు అంశంపై వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలిసి వీక్షించారు. తర్వాత శివాజీనగర్‌కు చెందిన రైతు గట్టికొప్పుల ఐలయ్య సాగు చేసిన బంతితోటను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఏవో బి.మాధవి, ఏఈవోలు వైజయంతి, హన్మంతు, విజయ్, రాజేశ్, రైతులు మోహన్, ఐలయ్య, విజేందర్ పాల్గొన్నారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్టు

ఖానాపురం, డిసెంబర్ 10: ఖానాపురం మండలానికి చెందిన పలువురు ఆశ కార్యకర్తలను ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. తమ సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆశ కార్యకర్తలు హైదరాబాద్‌కు తరలివెళ్లకుండా అరెస్టు చేశారు. సాయంత్రం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అలాగే, 8 మంది ఆశ కార్యకర్తలు వరంగల్‌లో రైల్వేస్టేషన్ వద్ద వేచి ఉండడంతో బైండోవర్ చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ తెలిపారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

ఖానాపురం: అరెస్టయిన ఆశ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎస్సై రఘుపతి



సీఎంకు వ్యతిరేకంగా నినదిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్, బీఆర్ఎస్ నాయకులు

చెన్నారావుపేట: తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

'కాంగ్రెస్ తల్లి'ని గాంధీ భవన్‌కే పరిమితం చేస్తం

- తెలంగాణ ప్రజలంటే రేవంత్‌కు చిన్నచూపు
- రాజన్న కోడెలను కోతకు అనుమతివ్వడం దురదృష్టకరం
- తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్
- తెలంగాణతల్లి విగ్రహాలకు క్షీరాభిషేకాలు

రాయపర్తి: శివరామపురంలో తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఖిలావరంగల్, డిసెంబర్ 10: కాంగ్రెస్ తల్లిని, ప్రభుత్వాన్ని గాంధీ భవనానికే పరిమితం చేసే రోజులు దగ్గర పడ్డాయని వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హెచ్చరించారు. సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహ మార్పుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఖిలావరంగల్‌లోని తెలంగాణతల్లి విగ్రహానికి నరేందర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి క్షీరాభిషేకం చేశారు. గుంపు మేస్త్రీ, చిట్టి నాయుడు, సీఎం రేవంత్‌రెడ్డి డౌన్‌డౌన్ అంటూ బీఆర్ఎస్ శ్రేణులు నినదించాయి. కాంగ్రెస్‌తల్లి వద్దు.. తెలంగాణతల్లి ముద్దు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నన్నపునేని మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలంగాణతల్లి విగ్రహాన్ని మార్చి కాంగ్రెస్‌తల్లి విగ్రహం పెట్టడం విచారకరమన్నారు. తెలంగాణతల్లి విగ్రహం అంటేనే సంస్కృతీ సంప్రదాయాలు, పాడి పంటకు చిహ్నమన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో టీఎస్‌ను టీజీగా, ప్రభుత్వ రాజముద్రలో కాకతీయుల కీర్తితోరణం, చార్మినార్ తొలగింపు.. నేడు తెలంగాణతల్లి విగ్రహంలో మార్పు.. ఇది కాంగ్రెస్ దరిద్రపు పాలన, ఆలోచనలతో నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రాన్ని ఎలా అభివృద్ధి చేయాలనే అంశాలను పక్కనబెట్టి ప్రజా వ్యతిరేక పాలన చేస్తున్నారని దుయ్యబట్టారు. పాలన ఇలాగే కొనసాగితే నాలుగు నెలల్లోనే కాంగ్రెస్‌ను ప్రజలు ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మరుపల్ల రవి, కుమారస్వామి, బీఆర్ఎస్ నాయకులు దిండిగాల సోమేశ్వర్, నలిగంటి నవీన్, వేల్పగొండ యాకయ్య, అనుమాసు సత్యం, మేకల ఎల్లయ్య, అంకూస్ పాల్గొన్నారు.

ప్రభుత్వం హామీలు నెరవేర్చాలి

చెన్నారావుపేట/రాయపర్తి/కరీమాబాద్/నల్లబెల్లి/పర్వతగిరి: ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కాంగ్రెస్.. హామీలను నెరవేర్చకుండా పేర్ల మార్పు, విగ్రహాల రూపురేఖలు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నదని బీఆర్ఎస్ మండల యూత్ ఇన్‌చార్జి కంది కృష్ణచైతన్యరెడ్డి, జడ్పీ మాజీ కోఆప్షన్ సభ్యుడు రపీ విమర్శించారు. తెలంగాణతల్లి విగ్రహ రూపురేఖలు మార్పునకు నిరసనగా మండలకేంద్రంలోని తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. మార్పు తీసుకొస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. నేడు కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయాలని చూస్తున్నదని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మునాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీను, నరేందర్, ములుక సాంబయ్య, నమిండ్ల సురేశ్, సాంబయ్య, నర్మెట్ట సాంబయ్య పాల్గొన్నారు. రాయపర్తి మండలంలోని శివరామపురం కాట్రపల్లి క్రాస్‌రోడ్డు వద్ద తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నర్సింహానాయక్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు జినుగు అనిమిరెడ్డి, రంగు కుమార్, మహ్మద్ నయీం, పూస మధు, తాళ్లపల్లి సంతోష్‌గౌడ్, జగన్, కుమారస్వామి, సోమన్న, యాదగిరిరెడ్డి, యాకూబ్‌రెడ్డి, వెంకన్న, ఎల్లస్వామి, చిలువేరు సాయిగౌడ్, కుమార్ పాల్గొన్నారు. కరీమాబాద్ 43వ డివిజన్‌లో ఉద్యమకారులు తెలంగాణతల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. భూంపల్లి జయశంకర్, వంగపురి సదానందం, యాడాల జగపతి, జోరిక సదన్న, కలకోట్ల క్రాంతి కుమార్, ఉసిల్ల కిరణ్, మైదం శేఖర్, తేలు రాకేశ్, గంపల పెల్లి గోవర్ధన్, వడ్డెపల్లి విజయ్, కనకం పవన్ పాల్గొన్నారు. నల్లబెల్లిలో తెలంగాణతల్లి విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, ప్యాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపీపీ కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, గందె శ్రీనివాస్‌గుప్తా, నాయకులు చీకటి ప్రకాశ్, గోనె రాంబాబు, పాలెపు రాజేశ్వర్‌రావు, బొట్ల ఎల్లస్వామి, గుగులోత్ రాము, తెలంగాణ ఉద్యమకారులు భట్టు సాంబయ్య, బొట్ల పవన్, తిప్పని రవీందర్ మోహన్, సురేశ్, కుమారస్వామి పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపు మేరకు పర్వతగిరిలో కార్యక్రమంలో రైతుబంధు మాజీ జిల్లా సభ్యుడు చింతపట్ల సోమేశ్వర్‌రావు, నాయకులు చిన్నపాక శ్రీనివాస్, జూలపెల్లి దేవేందర్‌రావు, రంగు కుమార్‌గౌడ్, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బూర శ్యామ్, బొట్ల భాస్కర్, రంగు కుమార్, నాగుల బాబు, పిట్టల రాజు, అశోక్, శ్రీకాంత్, వెంకన్న, శ్రీను, దేవేందర్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కరీమాబాద్: నినాదాలు చేస్తున్న ఉద్యమకారులు, నల్లబెల్లి మండలం బోల్లోనిపల్లె, పర్వతగిరి మండలకేంద్రంలో తెలంగాణతల్లి విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సంధ్యారాణి

ఖిలావరంగల్, డిసెంబర్ 10: గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ జీ సంధ్యారాణి, డీపీవో కల్పన మంగళవారం సమీక్షించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలుంటే ఈ నెల 12లోగా అధికారుల దృష్టికి తీసుకురావాలని, డిసెంబర్ 17న తుది ఓటరు జాబితాను ప్రదర్శిస్తామని తెలిపారు. కార్యక్రమంలో వరంగల్, నర్సంపేట డీఎల్‌పీవోలు కే వేదవతి, ఆర్ రాజీవ్‌కుమార్, బీజేపీ నాయకుడు బాకం హరిశంకర్, బీఎస్పీ నాయకుడు నాగరాజు, సీపీఎం నాయకుడు రంగయ్య, టీడీపీ నాయకుడు మంచు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎనుమాములలో చైన్ స్నాచర్ పట్టివేత

కాశీబుగ్గ, డిసెంబర్ 10: వరంగల్ 14వ డివిజన్ ఎనుమాముల ఇందిరమ్మ నగర్ కాలనీలో మంగళవారం రాత్రి చైన్ స్నాచింగ్ చేసిన వ్యక్తిని స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. ఇందిరమ్మకాలనీకి చెందిన కొండపర్తి సుమలత మెడలోని బంగారు గొలుసును లాక్కొని బీహార్‌కు చెందిన వ్యక్తి పారిపోతున్నాడు. స్థానికులతోపాటు గొర్రెకుంటవాసులు వెంబడించి పట్టుకున్నారు. అనంతరం ఎనుమాముల పోలీసులకు అప్పగించారు.

కిరాణా షాపులో గుట్కాలు పట్టివేత..

ఎనుమాముల పోలీస్‌స్టేషన్ పరిధిలో టాస్క్‌ఫోర్స్ పోలీసులు గుట్కాలను పట్టుకున్నారు. రూ. 11,460 విలువైన పొగాకు ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. తోట శ్రీకాంత్ తన కిరాణా షాపులో గుట్కాలు అమ్ముతున్నట్లు సమాచారం అందడంతో తనిఖీలు చేశారు. దాడుల్లో ఏసీపీ మధుసూదన్, సీఐ రంజిత్‌కుమార్, ఎస్సై దిలీప్, క్యాతం సుధాకర్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, BANDA RAJANI (Old Name) R/o H.No.31-3-806, Road No. 10/B, Parimila Colony, Near Waddepally Church, Hanumakonda District-506370 T.G. Changed my name as KOMATI RAJANI (New Name).
NTW-458

CHANGE OF NAME

I, MOHAMMED HANEEFUDDIN S/o Late. MOHAMMED MUNEERUDDIN, R/o H.No: 16-11-451/44, Chinthal, Warangal, Warangal Dist. TG, My father name Changed from MUNEERUDDIN to Late. MOHAMMED MUNEERUDDIN for all purpose.
NTW-000

WANTED

jobs Apply Now!

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338976-AII

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961

WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

వసతి గృహాల్లో నిర్వహణ లోపం ఉండొద్దు

గిర్మాజీపేట, డిసెంబర్ 10: వసతి గృహాల నిర్వహణలో ఎలాంటి లోపం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పుష్పలత అధికారులు, సిబ్బందికి సూచించారు. మంగళవారం ఆమె వసతి గృహాల నిర్వహణలో ప్రామాణిక అంశాలపై బీసీ వసతి గృహాల సంక్షేమ అధికారులు, నాలుగో తరగతి సిబ్బందికి అవగాహన కల్పించారు. వసతి గృహాల్లో శుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, వంట చేసే విధానం, కిచెన్, స్టోర్‌రూం నిర్వహణపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పెంచిన మెస్‌చార్జీలకు అనుగుణంగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. సమావేశంలో సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి కే శంకరయ్య, కార్యాలయ పాలనాధికారి ఎస్ మాధవి పాల్గొన్నారు.

స్టేషన్‌ను సందర్శించిన డీసీపీ

చెన్నారావుపేట, డిసెంబర్ 10: చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌ను డీసీపీ రవీందర్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు పెంచాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ఉండాలన్నారు. తనిఖీల్లో ఏసీపీ కిరణ్‌కుమార్, నెక్కొండ ఇన్‌చార్జి సీఐ సాయిరమణ, ఎస్సై రాజేశ్‌రెడ్డి, ఏఎస్సై లక్ష్మణమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 10: కేంద్రం, రాష్ట్రంలో పాలకుల విధానాల వల్ల అమలవుతున్న సామాజిక అణచివేత, ఆర్థిక దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు కొనసాగించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. వరంగల్‌లోని ఓంకార్ భవన్‌లో మంగళవారం ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన వర్గ సంఘాలు, బహుళ వర్గ సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ప్రజల మధ్య ఐక్యతను చెరిపివేసేందుకు పాలకులు కులం, మతం, లింగభేదాలను సాకుగా చూపుతూ కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో రైతు, కార్మిక, వ్యవసాయ కార్మిక, మహిళా, యువజన, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువజన విద్యార్థి సంఘాల రాష్ట్ర బాధ్యులు వస్కుల మల్లయ్య, గోనె కుమారస్వామి, వనం సుధాకర్, కుంభం సుకన్య, వంగల రాధసుధ, నర్ర ప్రతాప్, మంద రవి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నర్సంపేట, డిసెంబర్ 10: కమ్మపల్లికి చెందిన కారోబార్ జన్ను శ్రీనివాస్ తల్లి జయమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. పలువురు నాయకులు, గ్రామ పెద్దలు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం రూ. 15 వేల ఆర్థిక సాయం అందజేశారు. పరామర్శించిన వారిలో గ్రామ పెద్దలు రాజాలు, చేరాలు, సాంబయ్య, రమేశ్, రాజు, రాజిరెడ్డి, మల్లారెడ్డి, రాంరెడ్డి, తిరుపతి, సంతోష్, రాములు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని రాజపల్లిలో శతాధిక వృద్ధురాలు భూస కట్టమ్మ ఇటీవల మృతి చెందగా, ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ సభ్యులతో కలిసి రూ. 5 వేల ఆర్థిక సాయం అందించారు. పొన్నం రాజు, దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'టీఎన్జీవోస్' సహకారం ఉంటుంది

డీఎంహెచ్‌వోను సత్కరిస్తున్న యూనియన్ ప్రతినిధులు

గిర్మాజీపేట, డిసెంబర్ 10: ఆరోగ్య కార్యక్రమాలను విజయవంతం చేయడంలో టీఎన్జీవోస్ అసోసియేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కో ఆర్డినేటర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నమనేని జగన్మోహన్‌రావు అన్నారు. డీఎంహెచ్‌వోగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బీ సాంబశివరావును యూనియన్ ప్రతినిధులతో కలిసి మంగళవారం జగన్మోహన్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి సత్కరించారు. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం హెల్త్ క్యాంపులు నిర్వహించడంలో టీఎన్జీవోస్ యూనియన్ ప్రతినిధులు తోడ్పాటునందించాలని డీఎంహెచ్‌వో కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జి.రాంరెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి, ప్రవీణ్, కోల రాజేశ్, టీ మాధవ రెడ్డి, సతీశ్‌రెడ్డి, ప్రసన్నకుమార్, అశోక్‌రెడ్డి, వేణుగోపాల్, ఈదురు అనిల్‌కుమార్, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

'ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి'

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్

గిర్మాజీపేట, డిసెంబర్ 10: ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర ఆటో, ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ వెంకటేశ్ ధ్వజమెత్తారు. చార్‌బౌళిలో మంగళవారం సీఐటీయూ నుంచి తెలంగాణ ఆటో అండ్ ప్రైవేట్ మోటర్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)లో చేశారు. కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న పాలకులపై పోరాటాలకు ఆటో కార్మికులందరూ సిద్ధంగా ఉండాలని వెంకటేశ్ పిలుపునిచ్చారు. ఫ్రీ బస్సు పథకం వల్ల ఆటో కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, మరణించిన ప్రతి ఆటో కార్మికుడికి ప్రభుత్వం రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షుడు పనస ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, ఆటో యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ అక్బర్, గుండె బద్రి పాల్గొన్నారు.

కొత్తపల్లి గ్రామానికి ఫ్రీజర్ బహూకరణ

ఫ్రీజర్‌ను గ్రామానికి అందజేస్తున్న రాజేశ్‌ఖన్నా

వర్ధన్నపేట, డిసెంబర్ 10: కొత్తపల్లికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ కౌడగాని రాజేశ్‌ఖన్నా గ్రామానికి ఫ్రీజర్ అందించారు. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో గ్రామస్తులు స్వామిరాయుడు, వీరన్న, రాజు, రాజయ్య, రాములు, దేవరాజు, రమేశ్, తిరుపతి, అంజయ్య, కృష్ణ మాచారి పాల్గొన్నారు.

పడిపూజలో పాల్గొన్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

కనులపండువగా పడిపూజ

పర్వతగిరి, డిసెంబర్ 10: మండలంలోని కల్లెడ గ్రామంలో ఎల్లమ్మతల్లి గుడి ప్రాంగణంలో మంగళవారం అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమాన్ని కనులపండువగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ సంపెల్లి శోభా పరమేశ్వర్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఆయన కోరారు. పీఏసీఎస్ చైర్మన్ మనోజ్‌కుమార్ గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ రాజేశ్వర్‌రావు, నాయకులు శ్రీనివాస్, వెంకటరాజు, శ్యామ్, రాజు, శ్రీనివాస్, విజయ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న టీఎస్ఎఫ్ ప్రతినిధులు

'వరంగల్ డీఈవోను తొలగించాలి'

ఖిలావరంగల్, డిసెంబర్ 10: వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్‌ను తొలగించాలని తెలంగాణ స్టూడెంట్ ఫెడరేషన్(టీఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు కన్నం సునీల్ డిమాండ్ చేశారు. ఉద్యోగం నుంచి డీఈవోను తొలగించాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట టీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. డీఈవోగా బాధ్యతలు స్వీకరించాలంటే కనీస అర్హత బీఈడీ ఉండాలన్నారు. కానీ, వరంగల్ డీఈవో కార్యాలయంలో ఏవోగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న జ్ఞానేశ్వర్‌ను బదిలీల్లో భాగంగా డీఈవోగా బదిలీ చేశారన్నారు. డిగ్రీ మాత్రమే చదువుకున్న జ్ఞానేశ్వర్‌ను ఇన్‌చార్జి డీఈవోగా ఎలా కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మంత్రులు, కలెక్టర్, టీఎస్ డీఎస్సీ డైరెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్ఎఫ్ గ్రేటర్ వరంగల్ సిటీ అధ్యక్షుడు నాగారం మణితేజ, కార్యదర్శి సాంబరాజు, ఇటకాయిల బన్నీ, కానుగంటి కుమార్, బీ సంతోష్, సన్నీ, కార్తీక్, సాయికుమార్ పాల్గొన్నారు.

లావణ్యకు నివాళులర్పిస్తున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

కౌన్సిలర్ కుటుంబానికి పెద్ది పరామర్శ

నర్సంపేట, డిసెంబర్ 10: పట్టణంలో 13వ వార్డు కౌన్సిలర్ రుద్రమల్లేశ్వరి-ఓంప్రకాశ్ దంపతుల కుమారుడు వంశీకృష్ణ భార్య లావణ్య సంవత్సరీకం మంగళవారం పట్టణంలో జరిగింది. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెళ్లి వెంకటనారాయణగౌడ్, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, కౌన్సిలర్లు దేవోజు తిరుమల-సదానందం, రామసహాయం శ్రీదేవి, నల్లా సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం

గిర్మాజీపేట, డిసెంబర్ 10: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న దివ్యాంగ విద్యార్థుల నుంచి ప్రీమెట్రిక్ స్కాలర్‌షిప్‌లు పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి బీ రాజమణి ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్ఎంలు తమ పాఠశాలలో చదివే దివ్యాంగ విద్యార్థుల వివరాలను ఈ-పాస్ వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న తర్వాత ధ్రువీకరణ పత్రాలను తన కార్యాలయంలో అందజేయాలని కోరారు.

'నెలకు 26 పని దినాలు కల్పించాలి'

గిర్మాజీపేట, డిసెంబర్ 10: బీడీ కార్మికులకు బీడీ, సిగార్ చట్టం-1996 ప్రకారం నెలకు 26 పనిదినాలు కల్పించాలని, పని ఇవ్వని రోజు కూలి చెల్లించాలని బీడీ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఖాసీం డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మద్రాస్ చక్కెర బీడీ బ్రాంచ్ కార్యాలయ ఆవరణలో బీడీ కార్మికులతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదైనా బీడీ కార్మికులకు ఇచ్చిన ఒక్క హామీనీ నెరవేర్చలేదని ధ్వజమెత్తారు. బీడీ కార్మికులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. సమావేశంలో ఏఐటీయూసీ నాయకులు బత్తిని సదానందం,